2 లో..



## పూర్వ విద్యార్థుల... అపూర్వ సమ్మేళనం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 23 ఫిబ్రవరి 2026 పేజీలు : 14

## ఘనంగా సాగర్ మాత దేవాలయంలో పతాకావిష్కరణ

దేవాలయంలో పతాకావిష్కరణ కార్యక్రమంలో గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి



వార్త 2లో

### కనుమరుగైతున్న

# కుమ్మరి వృత్తిని కాపాడుతాం

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



వార్త 6లో

2 లో..



## బుద్ధవనం సందర్శించిన సౌత్ కొరియా ప్రతినిధులు

అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనాన్ని ఆదివారము సౌత్ కొరియా బుద్ధిష్ట్ స్టడీస్ నేషనల్ యూనివర్సిటీ కి సంబంధించిన ప్రతినిధులు సందర్శించారు

### ధైర్యంగా కంటి

# ఆపరేషన్లకు వెళ్లి రండి

వార్త 2లో



### ఘనంగా ఆర్‌కే హాస్పిటల్

# ప్రారంభోత్సవం

**ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**

**రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



వార్త 2లో

# ధైర్యంగా కంటి ఆపరేషన్లకు వెళ్లి రండి

మహిళలకు భరోసా

12వ విడత కంటి వైద్య శిబిరంలో

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన ఆధ్వర్యంలో

మునుగోడు, ఫిబ్రవరి,22, (ప్రజా జ్యోతి)

మునుగోడు నియోజకవర్గ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి కంటి చూపు మెరుగవ్వాలనే తలంపుతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది..క్యాంపు కార్యాలయం వద్ద చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డుల ప్రజలతోపాటు, చండూరు మండలంలోని 19 గ్రామాల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ వైద్య శిబిరాన్ని చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథలతోపాటు చండూరు మున్సిపాలిటీ మండల నాయకులతో కలిసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి ఎవరెవరికి ఏ ఏ కంటి సమస్యలు ఉన్నాయని ఆరా తీసి మీకు నేనున్నానని భరోసా ఇచ్చారు... ఈ 12వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 610 మంది కి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో , 250 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు... కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 155 మంది ని వెంటనే ఆపరేషన్ల కొరకు హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని మంగళవారం రోజు తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తారు.. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారికి మీకు నేనున్నానని ధైర్యంగా వెళ్లి ఆపరేషన్లు చేయించుకుని రండని భరోసా ఇచ్చారు

## పూర్వ విద్యార్థుల... అపూర్వ సమ్మేళనం.

మఠంపల్లి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండల కేంద్రంలో వివి హైస్కూల్లో 1985 – 86 లో 10వ తరగతి( డీ సెక్షన్) చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండలంలోని బక్కమంతుల గూడెంలో గల మామిడి తోటలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులంతా కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు కిష్టపాటి వెంకట రెడ్డి,తాటికొండ సత్యనారాయణ రెడ్డి, బచ్చలకూరి సామెల్,పాదిల రాజు,రావిరాల జ్వానెస్, కామిశెట్టి రవికుమార్, పశ్య సుధాకర్ రెడ్డి, పశ్య జగన్ మోహన్ రెడ్డి, నంద్యాల అప్పిరెడ్డి, రామకృష్ణారెడ్డి, బోనాల లక్ష్మీ నారాయణ,మీరా సాహెబ్,అంజయ్య,రామకృష్ణారెడ్డి, ముప్పారపు వెంకటేశ్వర్లు, నగేష్, శంభయ్య, బేత కోటమ్మ ప్రతాప్ రెడ్డి, గొలమారి ఇన్నాశమ్మ, గోపు విజయ మేరీ, టెక్లా రాణి, సోములమ్మ,వాణిశ్రీ, మంగమ్మ, చంద్రకళ, బోయపాటి ఫాతిమా,గోపు మేరీ,అల్లం సుజాన, థెరిస్సా, ఆర్ విజయ, రమణ, పద్మ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగర్ మాత దేవాలయంలో పతాకావిష్కరణ

దేవాలయంలో పతాకావిష్కరణ కార్యక్రమంలో

గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

విజయపురి సౌత్ లోని సాగరా మాత దేవాలయంలో ఆదివారం డోకిపర్రు యూనివర్సల్ కాలేజ్ కరస్పాండెంట్ గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి చేతుల మీదుగా సాగర మాత పతాకావిష్కరణ ఘనంగా జరిగింది,ముందుగా ఆలయంలో నవదిన జపములు,దివ్యబలిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య పతాకాన్ని ఆవిష్కరించారు,తదుపరి ఆలయ ప్రాంగణంలో భక్తులు,విచారణ గురువులు స్తోత్ర గీతాలతో తేరు ప్రదక్షిణ చేశారు,ఈ సందర్భంగా సాగరమాత గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రంలో పండుగకు వచ్చే ప్రతి భక్తుడిని,విశ్వాసులను మీ వరములతో నింపి సంపూర్ణ ఆరోగ్యాలతో,సుఖ సంతోషాలతో శాంతి సమాధానాలతో వర్ధిల్లేలా చేయండని సాగర్ మాతను ప్రార్థించారు,మార్చ్ నెల 7 నుంచి 9వ తేది వరకు సాగర్ మాత మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 5.30 గంటల నుంచి నవదిన జపములు,దివ్యబలిపూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.పామిశెట్టి బాలస్వామి మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రంలో పండుగకు వచ్చే ప్రతి భక్తుడిని,విశ్వాసులను మీ వరములతో నింపి సంపూర్ణ ఆరోగ్యాలతో,సుఖ సంతోషాలతో శాంతి సమాధానాలతో వర్ధిల్లేలా చేయండని సాగర్మాతను ప్రార్థించారు.వచ్చే నెల 7 నుంచి 9వ తేది వరకు సాగర్ మాత మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ఈ నెల 26 నుంచి వచ్చే నెల 6వ తేది వరకు ప్రతిరోజు ఉదయం 5.30 గంటల నుంచి నవదిన జపములు,దివ్యబలిపూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాగర్ మాత ఆలయ విచారణ గురువులు జోసఫ్ బాలసాగర్, గుంటూరు పునీత అంతోనివారి పుణ్యక్షేత్రం గురుశ్రీ అల్లం చిన్న శౌరెడ్డి,గుంటూరు డైరెక్టర్ కోల్పింగ్ యూత్ సెంటర్ గురుశ్రీ తుమ్మా కరుణాకర్రెడ్డి,ఆలయ పెద్దలు దుగ్గెంపూడి ఇన్నారెడ్డి,జక్కిరెడ్డి చిన్నపరెడ్డి,శౌరిరాజు ,ఆలేటి మరియదాసు,శౌరిబాబు, కట్టారాజు,చందు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్కే హాస్పిటల్ ప్రారంభోత్సవం

ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి )

ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.నల్లగొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్కే హాస్పిటల్ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆసుపత్రి ఆధునిక వైద్య సదుపాయాలను పరిశీలించిన మంత్రి, ప్రజలకు



నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇటువంటి ప్రైవేట్ వైద్య సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి నిర్వాహకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన సౌత్ కొరియా ప్రతినిధులు

నాగార్జునసాగర్,ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనాన్ని ఆదివారము సౌత్ కొరియా బుద్దిష్ట్ స్టడీస్ నేషనల్ యూనివర్సిటీ కి సంబంధించిన ప్రతినిధులు సందర్శించారు హైదరాబాదు లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న వీరు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచన మేరకు ఆదివారం బుద్ధవనాన్ని సందర్శించారు. సౌత్ కొరియా నేషనల్ యూనివర్సిటీ కి చెందిన విద్యా సాంస్కృతిక ప్రతినిధుల బృందం కాంగ్ సుంగ్ యోంగ్,చోయ్ సెంగహో,మిన్ క్యేయోంగ్



పూ,కవన్ జిన్ వోక్,శేషు,చిరాగ్ జలది తదితరులు బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం,జాతకవనం, ధ్యాన వనం,స్థూప స్థూపవనాలను సందర్శించారు స్థూప వనములో నిర్మించినటువంటి సౌత్ కొరియా మహాస్తూపాన్ని సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం ఆర్ట్స్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావులు వీరిచే బుద్ధజ్యోతులను వెలిగించి అనంతరం బుద్ధవనం కండువాల తో బ్రోచర్లతో సత్కరించారు బుద్ధవనములో చేపట్టబోయే నూతన నిర్మాణాల గురించి వారికి తెలియజేశారు,వీరితోపాటు స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కౌన్సిలర్లకు మిల్ డ్రైవర్స్ యూనియన్ ఘన సన్మానం

**ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం**





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి, కౌన్సిలర్లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులను ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘమైన మిల్ డ్రైవర్స్ యూనియన్ నేతలు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, సత్యవతి,వాడపల్లి రంగమ్మ, పందిబోటి స్వప్న, వెంకటేష్, అల్వాలపురం సర్పంచ్ పోతురాజు సత్యనారాయణలకు యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన కౌన్సిలర్లు ముందుండాలని, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ గురు స్వామి, పుల్లయ్య, రమణ, ఉప్పు శ్రీనివాసరావు, వనపర్తి లక్ష్మీనారాయణ, రంగయ్య, అందే రమేష్, శ్రీపతి రాము,ఉపేందర్, కందికొండ వెంకన్న, బెజవాడ శంకర్, రజని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపు అన్నపూర్ణమ్మ 'శతాధిక' సంబరాలు

**ఒకే చోట ఐదు తరాల కుటుంబ సభ్యుల సందడి**

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణానికి చెందిన చిత్రపు అన్నపూర్ణమ్మ (105) వందేళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు 'శతాధికా సంబరాలు' నిర్వహించారు. నేటికీ ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. అన్నపూర్ణమ్మ తన జీవితకాలంలో ఐదు తరాలను మనుమలు, మునిమనుమలు చూసి ఆశీర్వదించారు. ఆదివారం





పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఆమెకు చెందిన 108 మంది కుటుంబ సభ్యులు ఏకమై ఈ వేడుకను వైభవంగా జరిపారు. వందేళ్ల వృద్ధురాలిని సాక్షాత్తు దైవస్వరూపంగా భావిస్తూ కుటుంబ సభ్యులందరూ ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు చిత్రపు నరసింహారావు, సుశీల, సుదర్శన్ రావు, కృష్ణకుమారి, మోహన్ రావు అనసూర్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన --- కళాపకర్షణ క్రతువు

**మఠంపల్లి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం పునఃనిర్మాణ పనుల ప్రారంభానికి శంకుస్థాపన సందర్భంగా కళాపకర్షణ క్రతువు ఆదివారం గ్రామ ప్రజల సమక్షంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఈ దైవిక







కార్యక్రమం జరిగింది.స్వస్తి శ్రీ చాంద్రమాన ప్రకారం విశ్వావసు నామ సంవత్సరం, ఫాల్గుణ శుద్ధ పంచమి, అశ్విని నక్షత్ర యుక్త మేష లగ్న సుముహూర్తమైన ఉదయం 10:26 గంటలకు దైవజ్ఞులు నిర్ణయించిన ముహూర్తం మేరకు, ఉదయం 8 గంటల నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.అనంతరం ఆలయ ప్రధాన గోపుర శిఖర కలశాన్ని విధివిధానాలతో తొలగించి,మట్టి కుండలో ఆవాహనం చేసి గర్భగుడిలో ప్రతిష్ఠించారు.ఆగమ ధర్మశాస్త్ర నియమాలను అనుసరించి కళాపకర్షణ క్రతువును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పురోహితులు శాండిల్య, అర్చకులు అరవింద్, కనకదుర్గమ్మ ఆలయ పూజారి సూర్యనారాయణ మూర్తి వేద మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ యజ్ఞ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి భక్తులు పునః నిర్మాణం కోసం ఇటుకలు అందించి పనులు ప్రారంభం చేశారు.ఈ పనులు విజయవంతంగా నిర్వహించాలని భక్తుల విరాళాలు అందించుటకు ముందుకు వచ్చారు.కార్యక్రమం అనంతరం క్రతువు లో భాగస్వామ్యులు అయిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.సుమారు కోటి రూపాయల అంచనా తో పునః నిర్మాణ పనులు జరుగుతున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్యేపై దాడిని ఖండిస్తూ గుండాలలో బీజేపీ ధర్నా

**గుండాల, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**



రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గుండాల మండల కేంద్రంలో కాటేపల్లి వెంకటరమణారెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేపై దాడి చేయడాన్ని ఖండిస్తూ బీజేపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు.ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేపై దాడి జరగడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. హామీలు అమలు చేయకపోయినా, ప్రతిపక్షాలపై దాడులు చేయడంలో మాత్రం ముందుంటోందని మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మోకు దయాకర్ రెడ్డి, వెంపటి సురేష్, మండల కోశాధికారి పరమేశ్వరి, భాజపా నాయకులు ఆవుల సాయి తేజ, చుక్క నవీన్, నరసింహ, సంగీత తదితరులు పాల్గొన్నారు.ధర్నా సందర్భంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

# దాడికి నిరసనగా కోదాడలో జేఏసీ ర్యాలీ

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ చాకలి కులస్తులపై జరిగిన దాడిని ఖండిస్తూ కోదాడలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తల్లి, కొడుకు, కోడలిపై దాడి చేసి రెండు నెలల పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎస్ఐను వెంటనే తొలగించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ నాయకులు నాగేశ్వరరావు,ఎల్లయ్య, నాగేందర్,ఆదిలక్ష్మి,సురేష్ లింగయ్య,సతీష్, శ్రీను,శేఖర్ కృష్ణయ్య, యాదగిరి,స్వామి, భూమా శ్రీనివాస్,ఆతుకూరి భాస్కర్, కర్ల శివ,ఏర్పుల శ్రవణ్, కరుణాకర్, బిజెపి నాయకులు పారెల్లి మహేష్, కర్ల ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరుల 'సారె' తిప్పి...వృత్తిని కాపాడుతానని హామీ..!

## -కుమ్మరి సంఘం సమావేశం లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బీసీ భవన్ లో ఆదివారం కుమ్మరుల నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం జమ్మిశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. కుమ్మరి సారె ను తిప్పి కుండలు




తయారు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ మానవ నాగరికతకు ఆనవాళ్లుగా ఉన్న కుమ్మరి వృత్తి కనుమరుగైపోవడం బాధాకరమైన విషయం అన్నారు. కుమ్మరి వృత్తిని కాపాడటానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ తో మాట్లాడి కుండల తయారీ నైపుణ్య కేంద్రానికి స్థలం ఇచ్చి, యువతను ప్రోత్సహించేలా కృషి చేస్తానన్నారు. నిరుపేదలైన కుమ్మరులకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తానన్నారు. కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుమ్మరులు చాలా వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం కుమ్మరి వృత్తికి కావలసిన మట్టిని తీసుకునే హక్కు కల్పించాలని, విద్యుత్ శారీలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కుమ్మర సంఘం నాయకులు గంగాధరి వెంకటేశ్వర్లు, నిమ్మన గోటి శ్యాం ప్రసాద్, కామిశెట్టి శ్రీనివాస్, నాదెండ్ల అయ్యన్న, దమ్మలపాటి పుల్లారావు, నార్ల కంటి నరసింహ, కుందనపల్లి బాలకృష్ణ, నాంపల్లి సైదులు, కంచర్ల సైదయ్య, ధూపాటి హరికృష్ణ, వడ్లపల్లి లాలయ్య, కామిశెట్టి రామకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు కవుల మహాసభలో కర్ల శ్రీనివాస్ సన్మానం




**మఠంపల్లి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**

ప్రపంచ తెలుగు కవుల మహాసభలు విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఈ సభలకు ముఖ్య అతిథిగా హాజరైన భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ మాతృభాష శ్వాస లాంటిదని తెలుగు భాష ను ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులు అందరూ కాపాడాలని చదవాలని మాట్లాడాలని కోరారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగును విస్మరించ వద్దని వికసింపజేద్దాం తెలుగు భాష ను మాతృభాష ను కాపాడుకుందామని మఠంపల్లి గ్రామ స్పందన సాహిత్య కళా వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ తెలిపారు. విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలలో కవిగా గాయకుడిగా గుర్తించి షీల్డ్ శాలువా సర్టిఫికెట్ బహుకరించి ఘనంగా సన్మానించారు. పొట్లూరి హరికృష్ణ ఆంధ్రప్రదేశ్ పూర్వ జానపద అకాడమీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల కవులు కళాకారులు హాజరు అయ్యారు. అందరిని ఘనంగా సన్మానించి తెలుగు భాష ను మర్చిపోవద్దని తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలని వక్తలు కోరారు. ఈ సందర్భంగా కవి గాయకుడు శ్రీనివాస్ కు పలువురు అభినందనలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అడ్డగూడూరు ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు 2010 -11 లో అడ్డగూడూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ ఒకే చోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు అనంతరం విద్య నేర్పిన గురువులను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్ ముత్యాలు

**ఆలేరు ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి**

బాల్య వివాలను అరికట్టాలని మూఢనమ్మకాలను నిర్మించాలని ఏసు నిర్మించాలని ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నల్లపూలు ముత్యాలు అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ జాతీయ సేవా పథకంలో భాగంగా ఆరవ రోజు ఆదివారం నాడు బాల్యవివాహాలను అరికట్టాలని, మూఢనమ్మకాలను నిర్మూలించాలని, ఎయిడ్స్ నిర్మూలించాలని ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ప్లకార్డ్స్ తోటి అవగాహన ర్యాలీ నిర్వహించారు శారాజుపేట




గ్రామంలో వాడవాడల కలియతిరిగి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది అవగాహన ర్యాలీ నిర్వహించడం వలన గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉష, చైతన్య, నాజియా, అక్షయ, ప్రకృతి రాజా,సంతోష్ సాయి సౌమ్య శిరీష, సౌమ్య,వర్ష, లక్ష్మణ్ బాలాజీ మనోజ్ రామ్ చరణ్ గణేష్ ఇర్ఫాన్ శివ ప్రియ అన్ను అపూర్వ సుకన్య సిరి సంధ్య దుర్గాప్రసాద్ దిలీప్ కుమార్ అనిల్ కుమార్ సుభాష్ వాలంటీర్స్ అందరూ పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

## ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు

**పాలకవీడు, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ 5 లక్షల సిసి రోడ్ నిర్మాణ పనుల కొరకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేలావత్ కవిత కిరణ్,ఉప సర్పంచ్ సైదులు, గ్రామ పార్టి అధ్యక్షుడు కూరపాటి శ్రీను,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కే బాల సైదా, వార్డ్ మెంబర్లు, శ్రీకాంత్, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత



రామన్నపేట,ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి)

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి పార్వతమ్మ ఇటీవల చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదానికి గురైంది.ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయం గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాశం సతీష్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. వీరి వెంట కనుతాల రాజశేఖర్ రెడ్డి, పర్నే నవీన్ రెడ్డి ఉన్నారు.

# దంతాలపల్లి ప్రధాన రహదారిపై హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు .. సర్పంచ్ మల్లికార్జున్

నూతనకల్.. ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):



మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై చౌరస్తాలో హైమాస్ట్ లైటింగ్ ను సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి వార్డు సభ్యులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామస్తులు కాపా రవికుమార్ బద్దం శ్రీనివాస్ రెడ్డి కారోబార్ నకిరేకంటి శంభయ్య గ్రామపంచాయతీ సిబ్బంది మైదం జానయ్య బాబు మధు వెంకటేష్ తదితరులున్నారు.

# సాగర్ సందర్శించిన చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ ను ఆదివారము అమ్రాబాద్ అటవీ డివిజన్ చీఫ్ కన్జర్వేటర్ సునీల్ హీరావత్ కుటుంబ సమేతంగా సందర్శించారు సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనాన్ని సందర్శించిన అనంతరం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు నాగార్జునకొండ మ్యూజియంలో భద్రపరిచిన బుద్ధ ధాతువులను దర్శించారు అనంతరం నాగార్జున కొండపై పునర్నిర్మిత కట్టడాలైన సింహాల విహారము,మహాస్థూపం, అశ్వమేధ యజ్ఞశాలను వీక్షించారు వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం,నాగార్జున కొండ చారిత్రక విశేషాలను వివరించారు వీరితోపాటు నల్గొండ జిల్లా అటవీ శాఖ అధికారి శాంతారాం,సాగర్ ఎఫ్ డి ఓ సునీత,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గౌతమ్,సెక్షన్ ఆఫీసర్ రమేష్ తదితరులు ఉన్నారు.




# యాదవ సంఘం ఆధ్వర్యంలో...! మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు ఘనసన్మానం





మిర్యాలగూడ, ఫిబ్రవరి 22,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణం లోని యాదవ సంఘం భవనంలో ఆదివారం పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో వైస్ చైర్మన్ గా ఎన్నికైన గుడిపాటి శిరీష, నవీన్ దంపతులను, కౌన్సిలర్లు గంగుల బిక్షం యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, పొదిల నిక్షిత్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో యాదవ సంఘానికి ఎటువంటి సమస్య వచ్చిన పరిష్కరించడానికి, యాదవుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య,సర్నా ల వెంకన్న యాదవ్, డాక్టర్ బట్టు రమాదేవి వెంకన్న యాదవ్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.వారివెంట రాయిని పాలెం సర్పంచ్ చిలకల మురళి యాదవ్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, చిర్ర మల్లయ్య, డి వెంకటేశ్వర్లు, చల్ల రవికుమార్, జంగా లక్ష్మణ్ యాదవ్, గొట్టే నాగేంద్ర, నాగేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి...!

## - బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22,( ప్రజాజ్యోతి ):

నాగర్ కర్నూలు జిల్లాలో కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసి,రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద బీసీ జేఏసీ, రజక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రకళ అతని కుమారుడు గణేశ్, కోడలు మల్లన్న దేవుని దర్శనానికి వెళుతుండగా కొంతమంది అగ్రకులాల వారు అడ్డుకొనిబూతులు తిడుతూ దారుణంగా కొట్టడమే కాకుండా రెండు నెలల పసిపాప ఉందని కూడా కనికరం లేకుండా వారి మీద దాడి చేయడం తో తీవ్ర అస్వస్థతతో రెండు నెలల పసిపాప మృతి చెందిందని వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.దోషులకు శిక్ష పడే దాక బీసీ జేఏసీ, రజక సంఘాల పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య , బీసీ యువజన సంఘం జిల్లా నాయకులుకుమ్మరికుంట్ల సుధాకర్ రజక,బీసీ యువజన నాయకులు ఎస్ పి నాయుడు, తుపాకుల తుకారం, వెంకన్న, సైదులు, నారాయణ బాలరాజు, యాదగిరి, దోమలపల్లి నవీన్, రాంగౌడ్, శ్రీనివాస్, లవంకుమార్, స్వాతి, లావణ్య, త్రివేణి, పార్వతి,, గాయత్రీ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# కనుమరుగైతున్న కుమ్మరి వృత్తిని కాపాడుతాం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

## ప్రతి నియోజకవర్గ లో ప్రతిభ గల యువతకు కుమ్మర వృత్తి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రోత్సహించాలి

## ప్రతి గ్రామ దేవతల ఆలయాలలో కుమ్మరులను ప్రథమ పూజారిగా నియమించాలి

## తెలంగాణ కుమ్మర సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశ్వర్లు

## మిర్యాలగూడలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) నాయకత్వంలో సర్వసభ్య సమావేశం

## పెద్ద ఎత్తున హాజరైన కుమ్మరులు

**నల్గొండ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో కుమ్మరి సంఘం సర్వసభ్య 5 మండలాలు, మిర్యాలగూడ టౌన్ సమావేశం నిర్వచించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి కకుమ్మరులు భారీ ఎత్తున



పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశం సభ అధ్యక్షులు జమ్మిశెట్టి వేణుగోపాల్, కామిశెట్టి శ్రీనివాస్, కామిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే భవనంలో కుమ్మర సంఘం నాయకులు హాజరయ్యారు. తెలంగాణ కుమ్మర సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కుమ్మరులు చాలా వెనుకబడి ఉన్నామని ప్రభుత్వాలు కుమ్మర వృత్తి కి కావలసిన మట్టి తీసుకునే హక్కు కల్పించాలని, విద్యుత్ సారే లు ఇవ్వాలని, ప్రతి నియోజకవర్గ లో ప్రతిభ గల యువతకు కుమ్మర వృత్తి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ దేవతల ఆలయాలలో కుమ్మరులను ప్రథమ పూజారిగా నియమించాలని డిమాండ్ చేశారు. నేరేడుచర్ల కౌన్సిలర్ గా గెలుపొందిన జనసేన పార్టీ అభ్యర్థిగా కుమ్మర ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు దంపతులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సన్మానించారు.






### మిర్యాలగూడ ఎమ్మెల్యే హామీ......

కుమ్మర సంఘ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కుమ్మరి సంఘం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషికి నాగరికత నేర్పిన కుమ్మరి వృత్తి అని, ఆ వృత్తి కనుమరుగైపోవడం చాలా బాధాకర విషయం అని ఆ కుమ్మర వృత్తిని కాపాడటానికి మిర్యాలగూడ నియోజకవర్గం లో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. త్వరలోనే మిర్యాలగూడ సబ్ కలెక్టర్ తో మాట్లాడి కుమ్మరి కులస్తుల ప్రధాన డిమాండ్ అయిన కుండల తయారీ నైపుణ్య కేంద్రం స్థలం ఇచ్చి యువత కి ప్రోత్సాహం అందిస్తానని ఈ విషయం సబ్ కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కుమ్మరి కులంలో ఎవరైనా ఇల్లు లేని వాళ్ళు ఉంటే ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని లేనివారి సమాచారం కుల సంఘ నాయకులు తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంగం ( టి ఆర్ కె ఎస్ )జిల్లా కో -కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు , జిల్లా కమిటీ సభ్యులు చిట్టీమల్ల దశరత, అంజనేయులు, అమంచి వేంకటేశ్వర్లు, కమిశెట్టి శ్రీనివాస్, దుపాటి హరిక్రిష్ట,నల్గొండ నియోజకవర్గం ఇంచార్జి నిమ్మనగోటి శ్యాంప్రసాద్, నాగార్జున సాగర్ నియోజకవర్గం ఇంచార్జి ఏలిజాల వెంకన్న, విద్యావంతుల వేదిక అధ్యక్షులు పోరండ్ల వెంకట్,యాదాద్రి భువనగిరిజిల్లా అధ్యక్షులు ఒరిగంటి గోపాల్, సూర్యాపేట టౌన్ అధ్యక్షులు సాలిగంటి నాగయ్య, మునుగోడు మండలం కన్వీనర్ కంబంపాటి భూపాల్, కట్టాంగూర్ మండలం కన్వీనర్ నిమ్మనగోటి సత్తయ్య, మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు కామిశెట్టి రామకృష్ణ, నీలకంఠం భాస్కర్, నాదెండ్ల అయ్యన్న, దమ్మలపాటి పుల్లారావు , నార్ల కంటి నరసింహ, కుందనపల్లి బాలకృష్ణ, నాంపల్లి సైదులు, కంచర్ల సైదయ్య ధూపాటి హరికృష్ణ , వడ్లపల్లి లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్ట్

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు



**ఆలేరు ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి**

ఆలేరు మండల కమిటీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడుతూ మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని,విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నాం అని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా యూ టి ఎఫ్ మాజీ జిల్లా నాయకులు బొమ్మలాంటి బాలరాజు,ఎస్ ఎఫ్ ఐ మాజీ డివిజన్ సెక్రటరీ దాసి శంకర్, వి ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప వచ్చారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రత్యేకమైన శ్రద్ధతో చదువుతూ ఉండాలని వారికి సూచించారు అలాగే రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులై మీకు మీ తల్లిదండ్రులు కు మంచి పేరును తీసుకురావాలని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎస్ ఎఫ్ ఐ సంఘానికి అభినందిస్తూ ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి, ఉపాధ్యక్షులు కాసుల నరేష్ ,మద్దెల సాయి, గణేష్ ,సభ్యులు కంతి రాజ్ కుమార్,కందుల నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పీటిసి నారబోయిన స్వరూప రవి

## తండ్రి నారబోయిన కనకయ్య మరణించడం జరిగింది

## వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు , ఫిబ్రవరి,22, (ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గంలోని తమ క్యాంప్ కార్యాలయంలో 12వ విడత కంటి పరీక్ష నిర్వహిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తండ్రి మరణించిన వార్త తెలిసిన వెంటనే వారి పార్థివ దేహానికి వద్దకి వెళ్లి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు వారితో పాటు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్,మరియు కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షులు భీమనపల్లి సైదులు పట్టణ అధ్యక్షు సైదులు మాజీ ఎంపిటిసి కర్నాటి స్వామి పాల్వ జితేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# నేటి సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22,( ప్రజాజ్యోతి ):

నేడు మిర్యాలగూడ పట్టణం లో జరిగే శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ, జయంతి వేడుకలను బంజారా సోదర సోదరీమణులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సేవలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన బంజారాలు అత్యంత వైభవంగా జరుపుకునే సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జయంతి రోజున మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి సంత్ సేవాలాల్ భవనం ఎన్ఎస్పి క్యాంప్ వరకు గిరిజన సంప్రదాయ వేషధారణ డప్పు వాయిద్యాలతో ఆటపాటల ద్వారా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహాభోగ్ బండారో కార్యక్రమంనిర్వహిస్తున్నమని చెప్పారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు అధికారులు అనధికారులు, విద్యావంతులు మహిళలు, కుల, విద్యార్థి సంఘాలు పెద్ద సంఖ్యలో



పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. అనంతరం స్వామివారితీర్థప్రసాదాలు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొర్రనాగునాయక్,రవితేజ నాయక్, సర్పంచులు సిద్ధు నాయక్,శ్రీహరి, మండల విద్యాధికారి ధర్మానాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్,కృష్ణ కాంత్ నాయక్, కృష్ణా నాయక్ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమభావన సంఘాల మీటింగ్ హాల్‌కు శంకుస్థాపన

## :మహిళలు సమభావన సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## :దాతల సహకారం మరువలేనిది

## :సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య

కోదాడ రూరల్ , ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి

మహిళలు స్వయం సహాయక సంఘాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఆదివారం సమ భావన సంఘాల మీటింగ్ హాలు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ





సర్పంచ్ స్నేహ దుర్గయ్య పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్వచ్ఛందంగా దానం చేసిన దండాల నర్సిరెడి అనసుర్యమ్మ కుమారులు సీతారాం రెడ్డి, అప్పిరెడ్డికి గణపవరం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. దాతల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. నిర్మించబడనున్న ఈ మీటింగ్ హాల్ మహిళా పొదుపు సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడనిందని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గణపవరం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా మన గ్రామానికి అందాలని ఆకర్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈ రాము, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవిత, సానికొమ్ము తరుణిరెడ్డి, వార్డు సభ్యులు బండి చిన్న కోటయ్య, దండల జనార్దన్ రెడ్డి, దండల శ్రీనివాసరెడ్డి, దండల శ్రీధర్ రెడ్డి, దండల సత్యనారాయణ రెడ్డి, లంకెల శ్రీలత, కరుణాకర్ రెడ్డి, గురవయ్య, వెంకటరెడ్డి, కాసాని సత్యం, వరలరెడ్డి, రామిరెడ్డి, చెన్నారెడ్డి, కాసానిశ్రీను, ధనమూర్తి, లక్ష్మయ్య, కృష్ణయ్య, నాగస్వరూప్, ప్రవీణ్, సుశీల, రమాదేవి, లక్ష్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లాలిత్య స్కిన్ అండ్ లేజర్ సెంటర్ ప్రారంభం

## మానవ శరీరంలో చర్మం అతి ముఖ్యమైన భాగం

## డా.లాలిత్య కడిమి (డెర్మటాలజీ)

నల్లగొండ టౌన్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

నల్గొండ పట్టణ కేంద్రంలో డాక్టర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లాలిత్య స్కిన్ అండ్ లేజర్ సెంటర్ ను రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆస్పత్రిలో అత్యంత ఆధునికమైన వైద్య సదుపాయాలు జిల్లా ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. నాన్న నేను వైద్య సేవలు ప్రజలకు చెరువు కావడం ద్వారా ఆరోగ్య రంగం



మరింత బలోపేతం అవుతుందని తెలిపారు ప్రజలకు మెరుగైన చర్మ వైద్య సేవలు అందించాలని అన్నారు ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. లాలిత్య హాస్పిటల్ నిర్వాహకులు మానవ శరీరంలో చర్మం అతి ముఖ్యమైన భాగం అని డెర్మటాలజిస్ట్ డాక్టర్. లాలిత్య అన్నారు. ఈ సందర్భంగా లాలిత్య హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ లాలిత్య కడిమి డాక్టర్ శశాంక్ డాక్టర్ హరినాథ్ డాక్టర్ గౌరి శ్రీ కడిమి మాట్లాడుతూ..లాలిత్య హాస్పిటల్ కడిమి హాస్పిటల్ కి దగ్గరగా మార్చబడినది అని తెలిపారు.ఆదివారం డాక్టర్స్ కాలనీలో బొట్టుగూడలో నూతన హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



చర్మ,జుట్టు,గోళ్ల చికిత్సకు మా హాస్పిటల్ లో అధునాతన శాస్త్రీయ, సౌందర్యం కు మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. మచ్చలు,మొటిమలు, ఇన్ఫెక్షన్లు జుట్టు రాలడం వంటి సమస్యలకు లేజర్,కెమికల్ పీల్స్ వంటి ఆధునిక సాంకేతికతను ఇస్తామన్నారు. రోజుకు రెండుసార్లు ముఖాన్ని, సున్నితమైన క్లెన్సర్తో కడుక్కోవడం,మాయిశ్చరైజర్ ఉపయోగించడం,సన్స్క్రీన్ వాడటం వంటి ప్రాథమిక చర్మ సంరక్షణ పాటించాలని చెప్పారు. అదేవిధంగా క్లెన్సింగ్, ముఖంపై ఉండే దుమ్ము, మలినాలను తొలగించడానికి రోజుకు రెండుసార్లు (ఉదయం, రాత్రి) కాంతి,సువాసన లేని క్లేన్సర్తో ముఖం కడుక్కోవాలన్నారు. చర్మ సమస్యలు ఏవైనా ఆలస్యం చేయకుండా సరైన సమయంలో శిక్షిస్తా తీసుకోవాలని ఆమె సూచించారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లా ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశాంక్, డాక్టర్ గౌరి శ్రీ, డాక్టర్ హరినాథ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# నల్లగొండలో పిఆర్ఎకే రెడ్డి వెంచర్ ఘనంగా ప్రారంభం

డి టి సి పి లేఔట్స్ తో పాటు ప్రజలకు నచ్చిన విధంగా

ప్లాట్లు డిజైన్

మంచి సరసమైన ధరలకే ఫ్లాట్స్ అమ్మబడును

24 గంటలు సెక్యూరిటీ సౌకర్యం

నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి,గుమ్మల

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో చర్లపల్లి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పిఆర్ఎకే రెడ్డి గ్రీన్ విలాస్ ఎన్క్లేవ్స్ వెంచర్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, గద్దర్ నర్సిరెడ్డి, సింగర్ మధుప్రియ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో భాగంగా కొత్త వెంచర్లు, నివాస ప్రాజెక్టులు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తాయని తెలిపారు. పిఆర్ఎకే రెడ్డి గ్రీన్ విలాస్ ఎంక్లేవ్స్ వెంచర్‌లో ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్లాట్లు ఏర్పాటు చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. విశాలమైన రోడ్లు, పార్క్, డ్రైనేజ్, తాగునీటి , కాంపౌండ్ వాల్ వీధి దీపాలు మరియు విద్యుత్ సౌకర్యాలు, వాస్తు ప్రకారం ప్లాట్ డిజైనింగ్ లతోపాటు 24 గంటలు సెక్యూరిటీ అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేటర్ లు బొజ్జ శంకరయ్య, ఎదుల్లా శ్రీధర్ రెడ్డి, మామిడి కార్తీక్, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.







# బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్టు... కిషన్ రెడ్డి ఆగ్రహం

హైద్రాబాద్

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డి, బాన్సువాడలకు వెళ్లేందుకు ఆయన ప్రయత్నించడంతో తార్నాకలోని ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. రామచందర్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. రామచందర్ రావును అరెస్టు చేసిన సమయంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రెండు వర్గాల మధ్య ఇటీవల ఘర్షణ జరిగిన నేపథ్యంలో అక్కడకు వెళ్లేందుకు రామచందర్ రావు సిద్ధమయ్యారు. అదే సమయంలో కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ వారు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ అక్కడకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం నుంచి రామచందర్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు, ఆ తర్వాత అరెస్టు చేశారు.

**రామచందర్ రావు అరెస్టును ఖండించిన కిషన్ రెడ్డి**

రామచందర్ రావు అరెస్టును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బాన్సు వాడ, కామారెడ్డిలకు ఆయన వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమని అన్నారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగిందని, ఇది ఆందోళనకరమని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో గెలిచినందుకు కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం సరికాదని అన్నారు.

# నిరసనపై తీవ్రస్థాయిలో స్పందించిన ప్రధాని మోదీ

హైద్రాబాద్

ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోనే అత్యంత పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ సైద్ధాంతికంగా దివాలా తీసిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని ఆదివారం మీరట్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో విమర్శించారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ ఘటనపై మోదీ స్పందిస్తూ, "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రజలు కష్టపడుతుంటే, దేశ ప్రగతిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సదస్సును భారత్ నిర్వహించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం.